నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES



## సేవే నా సంకల్పం.. నన్ను దీవించండి

వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే నా ఆశయం. ప్రజలకు సేవ చేయడమే నా ప్రథమ కర్తవ్యం. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని 60 ఏండ్లు పాలించి ఏం చేసింది. గోస పెట్టింది. ఇప్పుడు మళ్లీ అలాంటి కష్టాలను కొని తెచ్చుకుందామా..? మీరే ఒకసారి ఆలోచించండి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభివృద్ధి నిరోధకులు. వాళ్లు చేయరు. ఇంకొకరిని చేయనివ్వరు. నేనొక్కటే చెబుతున్నా. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో వచ్చిన నన్ను దీవించండి. ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో తీరిదిద్దుతా. ప్రజలకు అండగా ఉంటా. కథలాపూర్ సూరమ్మ చెరువు రిజర్వాయర్‌తో పాటు, మన్నెగూడెం మండలం, భీమారం జూనియర్ కాలేజీ, ఇంటర్నల్ రోడ్లను మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటా.

**-చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి**

**వేములవాడ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ప్రచారానికి బ్రహ్మరథం**

**రామన్నకు నీరాజనం**

మధ్యపేజీలో..

వేములవాడలో రోడ్ షోకు హాజరైన ప్రజలు



# వేములవాడను దత్తత తీసుకుంటా

## సిరిసిల్లను అభివృద్ధి చేసినట్లే చేస్తా

- సూరమ్మ చెరువును రెండేండ్లలో పూర్తి చేస్తా
- మన్నెగూడెంను మండలంగా మార్చుతాం
- భీమారానికి జూనియర్ కళాశాల మంజూరు
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ దరిద్రానికి నేస్తం.. నమ్మితే ప్రతి రోజూ జాగారమే
- సెంటిమెంట్ మాటలకు ఆగం కావద్దు
- ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదు.. పార్టీల మధ్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభలు, రోడ్‌షోలు



రుద్రంగి రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, తుల ఉమ

'ఇవి మన తలరాతను మార్చే ఎన్నికలు. ప్రజలు జాగురకతతో ఉండాలి. ఆడపిల్ల పెండ్లి విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షుణ్ణంగా ఆలోచించి ప్రయోజకుడైన వ్యక్తికి ఇస్తామో..? ఆ రకంగా నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కాకిరిబీకిరి మాటలతో మరోసారి మభ్యపెట్టేందుకు వస్తున్నరు. నమ్మితే మోసమైతది. బాగా ఆలోచించి మేలు చేసే బీఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు పలకాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బుధవారం ఆయన నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేశారు. కథలాపూర్, చందుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలు, రుద్రంగి, కోనరావుపేట, వేములవాడలో రోడ్‌షోల్లో పాల్గొని మాట్లాడారు. వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థిగా సౌమ్యుడు, పట్టుదల కలిగిన మంచివ్యక్తి చల్మెడ లక్ష్మీనరసింహారావును కేసీఆర్ ఎంపిక చేశారని చెప్పారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గాన్ని తాను దత్తత తీసుకొని, సిరిసిల్ల నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సూరమ్మ చెరువును రెండేండ్లలో పూర్తి చేస్తానని, మన్నెగూడెంను మండలంగా మార్చుతామని, భీమారానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని వరాల జల్లు కురిపించారు.

**- వేములవాడ/ కథలాపూర్/ రుద్రంగి/ చందుర్తి/ కోనరావుపేట, నవంబర్ 15**

.. 2లో

### చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి

గతంలో ఈ ప్రాంతం కరువుతో తండ్లాడింది. నెర్రలు వారిన భూములతో దర్శనమిచ్చేది. ఎంతో మంది రైతులు వలస వెళ్లిన రోజులున్నాయి. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ పాలనలో సాగునీటి గోసను తీర్చినం. నిరంతరం కరెంట్‌ను ఇస్తున్నం. భూములను సస్యశ్యామలం చేసినం. అరవై ఏండ్లలో జరుగని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లల్లోనే చేసి చూపినం. ఇదంతా మీ కండ్ల ముందే ఉన్నది. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఈ ప్రాంత బిడ్డగా మీ ముందుకు వస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించండి. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేయండి.

**- మంత్రి కేటీఆర్**

### కాంగ్రెస్‌ను నమ్మద్దు



'అది చేస్తాం.. ఇది చేస్తాం' అంటూ కాంగ్రెస్ పూటకో మాట మాట్లాడుతున్నది. ఆచరణ సాధ్యంకాని మోసపూరిత హామీలు ఇస్తంది. నమ్మితే గోసపడుతరు. జాగ్రత్త. మొన్నటిదాకా మూడుగంటలు చాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు. కరెంట్‌మీద కనీస అవగాహన లేకుండా పంటకు 10హెచ్‌పీ మోటర్‌తో నీళ్లు పారించుకోవాలంటున్నడు.. మన దగ్గర అంత పెద్ద మోటర్లు వాడే రైతులు ఎవరైనా ఉంటరా..? మరి మోటర్ కావాలంటే రేవంత్ కొనిస్తడా..? చెప్పాలి. ఏం మాట్లాడుతున్నడో ఆయనకే తెలువాలి. ఇసోంటోళ్లను నమ్ముదామా..? ప్రజలను నేనొక్కటే అడుగుతున్నా.. సంక్షేమం కోరే బీఆర్ఎస్ వైపు ఉంటారా..? మోసపూరిత కాంగ్రెస్ వైపు ఉంటారా..? ఆలోచించుకోవాలి.

**- చందుర్తి ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్ కుమార్**

## ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా
- మీరు తలెత్తుకునేలా చేశా
- మీతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- తంగళ్లపల్లి రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

..10లో

తంగళ్లపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

